క్లుప్తంగా

మేళ్లచెరువు తహసీల్దార్‌గా జ్యోతి బాధ్యతల స్వీకరణ


జ్యోతి

మేళ్లచెరువు : మేళ్లచెరువు మండల నూతన తహసీల్దార్‌గా జ్యోతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన కె.దామోదర్‌రావు ఆర్డీఓగా పదోన్నతి పొందారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి జ్యోతి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

బీజేపీ మహిళా మోర్చా పట్టణ కమిటీ ఎన్నిక


నూతన మహిళా కమిటీ సభ్యులు

కోదాడఅర్బన్ : భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కోదాడ పట్టణ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ అధ్యక్షురాలిగా కోటకొమ్ముల భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా వనం జ్యోతి, ఉపాధ్యక్షురాలుగా రాగి రమ్య, చిత్ర దేవి, కరుణ, కార్యదర్శిగా ఎస్‌కే నజియా, కార్యవర్గ సభ్యులుగా బుస వేణులక్ష్మి, శెట్టి శిరీష, బి.జానమ్మ, సోమ మంగమ్మ, సరోజలను ఎన్నుకున్నారు.

పద్మనాభరెడ్డికి న్యాయవాదుల నివాళి


పద్మనాభరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

కోదాడఅర్బన్ : ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది, ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ పద్మనాభరెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు అన్నారు. శుక్రవారం పద్మనాభరెడ్డి పదవ వర్ధంతిని పురస్కరించుకుని ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ కోదాడ బాధ్యుడు గట్ల నర్సింహారావు ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ కోదాడ నాయకులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషిచేయాలి


ధనలక్ష్మికి నియామకపత్రం అందజేస్తున్న యరగాని నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ : ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషిచేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. ఐఎన్‌టీయూసీ గరిడేపల్లి మండల మహిళా అధ్యక్షురాలిగా అప్పన్నపేటకు చెందిన యడవెల్లి ధనలక్ష్మిని నియమిస్తూ శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆమెకు నియామకపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, పట్టణ అధ్యక్షుడు పాశం రామరాజు, నాయకులు రాము, జానయ్య, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్ట్


నిరసన వ్యక్తం చేస్తున్న రెండవ ఏఎన్‌ఎంలు

మునగాల : తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన రెండవ ఏఎన్‌ఎంలను శుక్రవారం మండల కేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో వారు పోలీస్‌స్టేషన్ ఎదుట నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల రెండవ ఏఎన్‌ఎంలు మిడిసినిమెట్ల నర్సమ్మ, నారగాని లలిత, అమరగాని సుచరిత, పద్మ, భానుమతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

రుణమాఫీ పేరుతో మోసం

నేరేడుచర్ల : సీఎం కేసీఆర్ రుణమాఫీ పేరుతో రైతులను మరోసారి మోసం చేస్తున్నాడని బీజేపీ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బీజేపీ కిసాన్ మోర్చా నేరేడుచర్ల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ 2019లో అసెంబ్లీ సాక్షిగా రైతులకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తామని ప్రకటించి రైతులకు అసలు కంటే వడ్డీ పెరిగిన తరువాత రుణ మాఫీ చేయడం విడ్డురంగా ఉందన్నారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే అసలుతో పాటు వడ్డీ కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కిసాన్ మోర్చా పట్టణ ఉపాధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి, రామ్మూర్తి, నారాయణరెడ్డి, సైదులు, సతీష్, నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆదర్శం.. వేపలసింగారం

- నాలుగేళ్లుగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు
- వివిధ కేటగిరీల్లో అవార్డులు
- తాజాగా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డుకు ఎంపిక
- ఊరి బాగుకోసం నిరంతరం శ్రమిస్తున్న సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి
- కరోనా కాలంలోనూ చేయూత
- యువత కోసం సొంత ఖర్చులతో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్
- మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ


కరోనా సమయంలో అన్నదానం చేస్తున్న సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి దంపతులు (ఫైల్)


ఈద్గాలో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి, సర్పంచ్ శిరీష (ఫైల్)

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డు పోటీలకు మండలంలోని వేపలసింగారం గ్రామం ఎంపికైంది. జిల్లాలో ఈ అవార్డు పోటీలకు ఎంపికైన 15 గ్రామాల్లో ఇది ఒకటి. గ్రామ అభివృద్ధికి సర్పంచ్ అన్నెం శిరీషా కొండారెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారు. ఊర్లోని యువకులను ఏకం చేసి ప్రతి అభివృద్ధి పనిలోనూ భాగస్వాములను చేస్తున్నారు. 2020వ సంవత్సరంలో కరోనా మహమ్మారితో ఎంతో మంది నిరుపేదలు వీధిన పడ్డారు. ఆ సమయంలో గ్రామంలోని నిరుపేదలకు నేనున్నానంటూ ఆమె, తన భర్త అన్నెం కొండారెడ్డి సహకారంతో తమ ఇంట్లోనే 51 రోజులపాటు వంటలు వండి పార్సిల్స్ కట్టి నిరుపేద కుటుంబాలకు అందజేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచింది. ఆ సమయంలో గ్రామప్రజలు బయటకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో గ్రామంలో ఆటోల ద్వారా ఇంటింటికీ నిత్యావసర సరుకులతో పాటు పండ్లు, గుడ్లు పంపిణీ చేశారు. దాంతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా నిరుపేదలు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, గ్రామంలో వైద్య శిబిరాల ఏర్పాటు, ఉచిత కరోనా పరీక్షలు వంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ఆమె ముందున్నారు. అయితే 2019లో గ్రామ సర్పంచ్‌గా శిరీష, వార్డు సభ్యుడిగా ఆమె భర్త కొండారెడ్డి ఎంపికయ్యారు. ఏడాది కాలంలోనే కొండారెడ్డి ఉత్తమ వార్డు సభ్యుడిగా ఎంపికై అప్పటి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు. ఇక 2021లో ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుతో పాటు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ రాష్ట్ర వికాస్ పురస్కారం, ప్రథమ బహుమతిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సర్పంచ్ శిరీష అందుకున్నారు.

సేవే లక్ష్యంగా పనిచేస్తున్నా



ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపడుతున్నా. స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో పాటు నా సొంత నిధులు ఖర్చు చేసి గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తున్నా. నిరుపేద కుటుంబాలకు నా సొంత ఖర్చులతో ఆర్థిక చేయూత, గ్రామంలోని యువతీ, యువకుల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నాను. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాను.

– అన్నెం శిరీషాకొండారెడ్డి, సర్పంచ్, వేపలసింగారం

గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఇవీ..

- ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఉపసర్పంచ్ సావిత్రి, పాలకవర్గం సహకారంతో రూ.2 కోట్ల 50 లక్షలతో డ్రెయినేజీలు, సీసీరోడ్ల నిర్మాణం.
- రూ.9 లక్షలతో గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ కొనుగోలు.
- రూ.12.60 లక్షలతో వైకుంఠధామం నిర్మాణం, అందులో శివుడి విగ్రహం ఏర్పాటు
- రూ.3.50 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు
- రూ.15 లక్షలతో హరితహారం కార్యక్రమం, రూ.3 లక్షలతో పల్లెప్రకృతి వనాల ఏర్పాటు
- ఎన్ఆర్ఐ సాముల జైపాల్‌రెడ్డి సహకారంతో ఆరోగ్య ఉపకేంద్రానికి రూ.12.50 లక్షలతో స్థలం కొనుగోలు, రూ.4 లక్షలతో గ్రంథాలయానికి మరమ్మతులు
- ఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో గ్రామంలో రూ.19 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం
- రూ.లక్షా 50 వేలతో తన మామ అన్నెం వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఒకటి, జీపీ నిధులతో మరొక ఫ్రీజర్ బాక్స్‌ల కొనుగోలు.
- అంగన్‌వాడీ కేంద్రాలకు 5 తాగునీటి డిస్పెన్సరీల అందజేత
- రూ.20 లక్షలతో ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం
- రూ.3 లక్షలతో ఈద్గాకు ప్రహరీ నిర్మాణం
- ఎల్ఐసీ వారి సౌజన్యంతో గ్రామంలో రూ.2 . 50 లక్షలతో 12 సోలార్ లైట్ల ఏర్పాటు
- ఇంటింటికి మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్.
- మూడు ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం
- రూ.5 లక్షలతో విశ్వబ్రాహ్మణ శ్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన
- రూ.6 లక్షలతో ప్రాథమిక పాఠశాల, పశువుల ఆసుపత్రిలో మరమ్మతులు, పెయింటింగ్.
- ప్రతి ఏడాది రక్తదాన శిబిరం, హెల్త్ క్యాంపుల ఏర్పాటు, 470 మంది భవన నిర్మాణ కార్మికులకు ఉచిత లెబర్ ఇన్స్‌రెన్స్‌ల సౌకర్యం
- మహా సిమెంట్ పరిశ్రమ సహకారంతో రూ.4 లక్షలతో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు
- రూ.2.50 లక్షలతో సెగ్రిగేషన్ హెడ్ నిర్మాణం
- రూ.10 లక్షల వ్యయంతో 500లకు పైగా ఇంకుడు గుంతల నిర్మాణం
- ప్రతి ఏడాది గ్రామ పంచాయతీ పాలకవర్గానికి దుస్తుల పంపిణీ

అవార్డుల పంట

- గ్రామంలో 100 శాతం మరుగుదొడ్ల సౌకర్యం కల్పించడంతో 2021లో గ్రామపంచాయతీని ప్రభుత్వం ఓడీఎఫ్ ప్లస్‌గా ప్రకటించడంతో పాటు ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపిక చేసింది.
- 2022లో నేషనల్ అవార్డ్స్‌లలో గ్రామానికి మండల స్థాయిలో 9, జిల్లా స్థాయిలో 5 విభాగాల్లో అవార్డులు వచ్చాయి.
- 2022లో తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో తంజావూరు, రవీంద్రభారతీలలో నిర్వహించిన కార్యక్రమాల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా సేవా థెరిస్సా, సేవానందిని అవార్డులు సొంతం చేసుకుంది.


మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న సర్పంచ్ అన్నెం శిరీష (ఫైల్)

అద్భుతం.. బంకమట్టితో భారతదేశం


పినాకిల్ స్కూల్‌లో బంకమట్టితో భారతదేశ పటం నమూనాను తయారు చేసిన విద్యార్థులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని పినాకిల్ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు బంకమట్టితో భారతదేశ పటం నమూనాను అద్భుతంగా తయారు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె మధార్ శుక్రవారం తెలిపారు. హిమాలయాలు, జీవనదులు, దక్షిణ ప్రాంత నదులు, పీఠభూములు, తారేడారి, తూర్పు, పశ్చిమ కనుమలు, తూర్పు తీర ప్రాంత మైదానాలు, దేశంలోని విభిన్న సంస్కృతులు, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక భిన్నత్వాన్ని నమునా పఠంలో విద్యార్థులు పొందుపరిచినట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడంతో పాటు స్వీయ అభ్యాసానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు.

సీఎంకు లిక్కర్‌పై ఉన్న ప్రేమ రైతులపై లేదు

- తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు అంజియాదవ్


బరాఖత్‌గూడెంలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అంజియాదవ్

మునగాల : సీఎం కేసీఆర్‌కు లిక్కర్‌పై ఉన్న ప్రేమ రైతాంగంపై లేదని తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు డా.అంజియాదవ్ ఎద్దేవా చేశారు. ఆయన చేపట్టిన 'మన ఊరు– మన గడప' కార్యక్రమంలో భాగంగా 20వ రోజు శుక్రవారం మండలంలోని బరాఖత్‌గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, నర్సింహాపురం, కోదండరామాపురం, కృష్ణాపురం గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బరాఖత్‌గూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూడు నెలల ముందుగానే వైన్ షాపులకు టెండర్లు ఖరారు చేసిన సీఎం కేసీఆర్.. కాలం నెత్తిమీదకు వచ్చి సాగు నీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతులను పట్టించుకోకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. రైతులను గత తొమ్మిదేళ్ల పాలనలో ఎన్నో రకాలుగా మోసం చేసుకుంటూ వస్తున్న కేసీఆర్ ఇప్పుడు రుణమాఫీ పేరుతో మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. రైతుబంధు పేరుతో రైతులకు అందించే సబ్సిడీలు తొలగించడంతో రైతులు నానా ఇక్కట్లకు గురవుతున్నారన్నారు. సాగర్ ఎడమ కాలువకు తక్షణమే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలోని ప్రజలు రాజకీయాల్లో కొత్తదనంతో పాటు యువతను కోరుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో కోదాడ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని, నియోజకవర్గ ప్రజలు తనను ఆదరిస్తారన్న నమ్మకం ఉందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రాజశేఖర్ నాయుడు దేశినేని, తోట కమలాకర్, వెంకటేష్, బాలు, అయ్యప్ప, అప్పారావు, నవీన్, కత్తిమాల వెంకన చంద్రకళ, గౌతమి, కళావతి, మాలోతు బాలు, ఎలుగూరి సైదులు గౌడ్, బాణావత్ రాజా, సాయి సంతోష్, గోపి, చిన్న బుజ్జి పాల్గొన్నారు.

బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలి


గరిడేపల్లి : తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ విజయలక్ష్మి

గరిడేపల్లి : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు బిడ్డ రోగ నిరోధక వ్యవస్థను పటిష్ట పరుస్తాయని హుజూర్‌నగర్ సీడీపీఓ విజయలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బిడ్డకు ఆరు నెలల పాటు తల్లి పాలు ఇవ్వడం వలన నీళ్ల విరోచనలు, శ్వాసకోస వ్యాధులకు గురికాకుండా ఉంటాడని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎఎస్‌ఎంలు, ఆశా వర్కర్లు, ఐసీడీసీ సిబ్బంది, ఏఎస్‌ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

గడ్డిపల్లిలో తల్లిపాల వారోత్సవాలు..

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక విజ్ఞాన కళాశాల సైఫాబాద్‌కు చెందిన బీఎస్సీ డిగ్రీ విద్యార్థులు పాల్గొని తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో కేవీకే గృహ విజ్ఞాన్ శాస్త్రవేత్త, ప్రోగ్రాం ఇన్‌చార్జ్ సుగంధి, అంగన్‌వాడీ టీచర్ అనిత, రైతులు, మహిళలు, విద్యార్థులు శ్వేత, స్నేహా, అక్షిత, సింధూజ, హర్షిత, మధుమిత్ర, రజిత, పుష్ప ఉన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు


హుజూర్‌నగర్‌రూరల్ : నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు, జీపీ కార్మికులు

హుజూర్‌నగర్‌రూరల్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కార్మికుల సమస్యలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి వారి న్యాయమైన కోరికలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ హుసన్‌మియా, ఉపాధ్యక్షుడు అలవాల కొండల్, యల్లమ్మ, రత్నం, వీరారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజయ్య, ప్రసాద్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అక్రమ అరెస్ట్ సబబు కాదు

మునగాల : తమ న్యాయమైన డిమాండ్ల కోసం గత 30 రోజులుగా శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోగా అక్రమ అరెస్టులు చేయడం సబబు కాదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మునగాలలో సమ్మె చేస్తున్న కార్మికులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో జీపీ కార్మికులతో ఆయన నిరసన వ్యక్తం చేశారు. జీపీ కార్మికుల వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గుర్వమ్మ, యూనియన్ నాయకులు నాగార్జున, తిరపయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్, కొండ సైదులు, జానయ్య, వెంకన్న, లింగమ్మ, సుధాకర్, రమేష్ ఉన్నారు.

కోదాడరూరల్ : తమ సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఇంటిని ముట్టడించేందుకు వెళ్తున్న జీపీ కార్మికులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. రాధాకృష్ణ, ముత్తయ్య, రామారావు, లింగయ్య, కరీం, కొండలు, బాబు, శ్రీను ఉన్నారు.

నడిగూడెం : అక్రమ అరెస్టుతో పోరాటాన్ని ఆపలేరని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానికంగా పోలీసులు గ్రామ పంచాయతీ వర్కర్లను అరెస్టు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, నాగరాజు, సుభాని, రామకృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీకి పరామర్శ


సత్యవతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడఅర్బన్ : కోదాడ మండల మాజీ జెడ్పీటీసీ, డీసీసీబీ మాజీ డైరెక్టర్ గరిణె కోటేశ్వరరావు సతీమణి సత్యవతి ఇటీవల మృతి చెందారు. శుక్రవారం కోటేశ్వరరావును బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఏర్నేని వెంకటరత్నంబాబు, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు రాయపూడి వెంకటనారాయణ, సత్యనారాయణ, భాస్కర్ పరామర్శించారు. సత్యవతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంపై హర్షిస్తూ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ కట్టా గోపాలరావు, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డితో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం కల్పించాలి

హుజూర్‌నగర్ : పేద ముస్లింలు ప్రభుత్వ ఆర్థిక సాయం రూ.లక్ష పొందడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని మైనార్టీ నాయకుడు మన్సూర్ అలీ శుక్రవారం కోరారు. ఈమేరకు సీఎం కేసీఆర్‌కు ఈమెయిల్ ద్వారా వినతిపత్రం పంపినట్లు పేర్కొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ పంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులు, మానసిక వికలాంగులకు శుక్రవారం మండల కేంద్రానికి చెందిన సంగిశెట్టి సుధాకర్–అనూష దంపతుల కుమారుడు మణికంఠ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుధాకర్ కుటుంబసభ్యులు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

మేళ్లచెరువు : మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ పద్మ, సర్పంచ్ శంకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు


హుజూర్‌నగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి


గరిడేపల్లిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి


హుజూర్‌నగర్‌రూరల్ : ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ

హుజూర్‌నగర్ : పట్టణంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ నాయకులు, వివేకానంద సెంటర్‌లో ఎమ్మెల్యే సైదిరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం మైనార్టీ నాయకుడు మహ్మద్ షఫీ సహకారంతో పౌష్టికాహారంతో కూడిన 500 బాక్సులు పేదలకు పంచారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్‌గౌడ్, సీనియర్ నాయకులు ఎ.హరిబాబు, వై.పిచ్చయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు వై.గురవయ్య, ఫణికుమారి రాంరెడ్డి, సౌజన్య ధనుంజయ్, వి.నాగేశ్వరరావు, ఉపేంద్రసైదులు, మంగమ్మవీరారెడ్డి, జెడ్పీటీసీ సైదిరెడ్డి, వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు పద్మ రాంరెడ్డి, నాయకులు ఉన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా సర్పంచ్ షేక్ సలీమారంజాన్‌తో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ గండు సైదులు, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మాడుగుల పరుశురాం, ఏఎంసీ వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, బీఆర్ఎస్ నాయకులు షేక్ అలీపాషా, వెంకటయ్య, ఈట పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్ పంపిణీ..

మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలను జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు బ్రెడ్, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చీకూరి రాజారావు, బీఆర్ఎస్ మండల నాయకులు అన్నెం కొండారెడ్డి, కీత కృష్ణమోహన్, ఉదయ్‌భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి కేట్ కట్ చేశారు. ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, ఎంపీటీసీ కడియం స్వప్న, సైదులు, వెంకటరమణా రెడ్డి, శంభిరెడ్డి, వీరయ్య, కృష్ణ, తదితరులున్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భసవయ్య, సర్పంచ్ శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ జనిగ సైదులు యాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తహసీల్దార్ నాగార్జునరెడ్డికి సన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నూతన తహసీల్దార్ ఎం.నాగార్జునరెడ్డిని శుక్రవారం నాయి బ్రాహ్మణ సేవా కమిటీ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మాజీ అధ్యక్షుడు సుతారి శ్రీనివాసరావు, అధ్యక్షుడు డి.సురేష్, నాయకులు కె.హనుమంతరావు, ఉపేందర్, రవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

హుజూర్‌నగర్ : వరద బాధితులను ఆదుకునేందుకు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో విరాళాలు సేకరించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి ఎస్.పాండు, నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, శీలం శీను, సైదులు, హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాంను ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు విద్యార్థులకు అందజేశారు. ఉపాధ్యాయులు జి. శ్రీదేవి, వి.శ్రీనివాస్‌రావు, ఎ.అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, యాదగిరి, కోటిరెడ్డి, శంకర్, వెంకటకృష్ణ, షబీనాబేగం ఉన్నారు.

రైతుబీమా దరఖాస్తుకు నేడే ఆఖరి రోజు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఆరవ విడత రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు శని వారం చివరి రోజు అని ఏఓ శ్రీనివాస్ గౌడ్ శుక్రవా రం తెలిపారు. కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం కలిగి ఇంతవరకు దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నడిగూడెం : రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి శనివారం ఆఖరి రోజని మండల వ్యవసాయాధికారి ఎం.రాజగోపాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

గరిడేపల్లి : మండలంలోని ఫరెడ్డిగూడెంలో కంది నాగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఆయన దశదినకర్మ సందర్భంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న ద్వారా నాగయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వల్లపుదాసు జోష్, శేఖర్, రామకృష్ణ, మంద శేఖర్, సైదులు, సిద్ధు, మన్మధుడు, సంతోష్ పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

కోదాడరూరల్ : హైదరాబాద్‌లో ఈ నెల మూడవ వారంలో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజుమాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరధిలోని గుడిబండలో మహాసభపై ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా సోమపంగు ప్రసాద్ ఉపాధ్యక్షుడిగా పులి కేశి బాబు ఎంఎస్పీ అధ్యక్షుడిగా పులి వెంకటేశ్వర్లు, ఉ పాధ్యక్షుడిగా సోమపంగు కనకరత్నంలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పులి రాజారావు, వంశీ, అశోక్, నాగేశ్వరరా వు, రోషయ్య, అంబేద్కర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

పాలకవీడు : మండలంలోని మూసీబడ్డసింగారంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నేరేడుచర్ల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, జోనల్ చైర్మన్ బట్టు మధు, కట్ట శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్ఎం బాలునాయక్ ఉపాధ్యాయులు గోపి, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.